సీఎం వైఎస్ జగన్‌తోనే మేమంతా

- ఉయ్యూరులో మంత్రి జోగి రమేష్ విస్తృత పర్యటన
- అడుగడుగునా జననీరాజనం
- జగనన్న వెంటే ఉంటామంటూ ప్రజల స్పష్టీకరణ



కాటూరులో మంత్రి జోగి రమేష్‌ను ఆప్యాయంగా పలకరిస్తున్న అవ్వ



పెద ఓగిరాలలో మంత్రి జోగికి సీఎం జగన్ ఫొటో చూపుతున్న వృద్ధురాలు సుబ్బమ్మ

ఉయ్యూరు: 'మా బాగు కోరే మా సీఎం వైఎస్ జగన్ తోనే మేము. ఎవరున్నా లేకున్నా మా బతుకుల్లో సంతోషం నింపుతున్న జగన్‌కే మా పూర్తి మద్దతు. సంక్షేమ పథకాలు ఇంటికే అందిస్తున్న ప్రభుత్వానికి కాక పోతే మేము ఇంకెవరికి అండగా ఉంటాము. మా మద్దతు జగన్‌కే. మీకు మా ఆశీర్వాదం ఉంటుంది.' అంటూ ఉయ్యూరు పర్యటనలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌కు జనం నీరాజనం పలికారు. మంత్రి, పెనమలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి జోగి రమేష్ ఉయ్యూరు మండలంలోని పెద ఓగిరాల, ఆకునూరు, గండిగుంట, కడవకొల్లు, చిన ఓగిరాల, కాటూరు, కలవపాముల, బోళ్లపాడు, ముదునూరు, సాయిపురం గ్రామాల్లో ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఉయ్యూరు మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో పర్యటించి సమావేశాలు నిర్వహించారు. కార్యకర్తలు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, జనంతో మమేకమవుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ప్రభుత్వ సంక్షేమ పాలన వివరిస్తూ పర్యటన సాగించారు. ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు మంత్రి జోగి రమేష్‌కు ఘన స్వాగతం పలికారు. అన్ని వర్గాల ప్రజలు మంత్రిని ఆప్యాయంగా పలకరించారు.

వైఎస్సార్ సీపీ జెండా ఎగరేస్తాం..

జగనన్న సైనికుడికే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, పెనమలూరులో వైఎస్సార్ సీపీ జెండా ఎగరేస్తామని ఈ సందర్భంగా జోగికి భరోసా ఇచ్చి ఆశీర్వదించారు. పర్యటనలో సీడీసీ చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, ఏఎంసీ చైర్మన్ వల్లభనేని వెంకటేశ్వరరావు, ఎంపీపీ చీలి కల్పన, పార్టీ మండల అధ్యక్షుడు దాసే రవి, పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి, కౌన్సిలర్ డాక్టర్ జంపాన పూర్ణిమ, ప్రభుత్వాస్పత్రి చైర్మన్ జంపాన కొండలరావు, సర్పంచ్‌లు త్రిపురం లక్ష్మి, పానుగుమాటి బాలస్వామి, తుమ్మూరు సురేష్‌రెడ్డి, మొవ్వా వెంకట నాగలక్ష్మి, కొడాలి ఆశాజ్యోతి, మంగినేని సుధారాణి, ఎంపీటీసీలు గుంటక నాగిరెడ్డి, బందెల శ్రీనివాసరావు, గంజి వెంకట స్వర్ణకుమారి, వైస్ చైర్మన్ అర్షతున్నీసాబేగం, కౌన్సిలర్లు గుంజా సుధాకర్‌బాబు, గోన మదన్, రాజులపాటి చిన్ని, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సద్దాం, మహిళా విభాగం నాయకులు పాలడుగు శివజ్యోతి, దిరిశం ఇందిరా ప్రియదర్శిని, వివిధ నామినేటెడ్ పదవుల ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నేడు కంకిపాడు మండలంలో పర్యటన

కంకిపాడు: రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ ఈ నెల 22వ తేదీ సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకు మారేడుమాక గ్రామం నుంచి పర్యటన ప్రారంభం కానుంది. 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తెన్నేరు, మంతెన, ఉప్పలూరు, వేల్పూరు, ఈడుపుగల్లు, మద్దూరులో పర్యటిస్తారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కాసరనేనివారిపాలెం, గొడవర్రు, కంకిపాడు, ప్రొద్దుటూరు, దావులూరు, చలివేంద్రపాలెం, నెప్పల్లి, కుందేరు, కందలంపాడు, కోలవెన్ను, గొల్లగూడెం, పునాదిపాడు, జగన్నాథపురం, కోమటిగుంట గ్రామాల్లో పర్యటిస్తారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో మమేకం అవుతారని మంత్రి జోగి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

నేటి కార్యక్రమాలు

నున్న(విజయవాడరూరల్): ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో భాగంగా సోమవారం నున్న జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ నందు మండల స్థాయి క్రికెట్ పోటీలు జరుగుతాయని పీడీ టి.వి.వర్మ తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలోని రూరల్ మండలం గ్రామ స్థాయిలో జరిగిన క్రికెట్ సెమీ ఫైనల్లో గెలుపొందిన నున్న టీమ్, మైలవరం నియోజకవర్గంలో రూరల్ మండల గ్రామస్థాయిలో జరిగిన క్రికెట్ సెమీ ఫైనల్ పోటీల్లో గెలుపొందిన జక్కంపూడి టీమ్ మండల స్థాయి ఫైనల్ పోటీల్లో తలపడతాయని పీడీ వర్మ చెప్పారు.

జంక్షన్‌లో శ్రీరామ శోభయాత్ర

హనుమాన్‌జంక్షన్‌రూరల్: అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రతిష్ఠా మహోత్సవాన్ని పురస్కరించుకుని హనుమాన్‌జంక్షన్‌లో సోమవారం పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేలాది మందితో శ్రీరామ శోభా యాత్ర జరుగుతుందన్నారు. తొలుత ప్రధాన కూడలిలోని అభయాంజనేయ స్వామి దేవస్థానం నుంచి వేలేరు క్రాస్ రోడ్డులోని రామచంద్రస్వామి దేవస్థానం వరకు శోభాయాత్ర కొనసాగుతుందని చెప్పారు. అయోధ్య రామమందిర ప్రతిష్ఠా మహోత్సవాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించేందుకు జంక్షన్ సెంటర్‌లో భారీ ఎల్‌ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. అంతేకాక ప్రధాన కూడలిలోని రామాలయం వద్ద భారీ అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు చేశారు.

వేంపాడులో 'వై ఏపీ నీడ్స్ జగన్'

ఉంగుటూరు: వేంపాడు గ్రామ సచివాలయం ఆవరణలో సోమవారం పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వింత శంకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వివిధ పథకాల ద్వారా గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తామన్నారు. అనంతరం అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నాయకులు, అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, డ్వాక్రా మహిళలు, ఉపాధి హామీ సభ్యులు హాజరు కావాలని కోరారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో 'స్పందన'

విజయవాడరూరల్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి విజయవాడ రూరల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కె.లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల తమ సమస్యలను స్పందన కార్యక్రమంలో పాల్గొనే అధికారులకు అర్జీల రూపంలో అందజేయాలన్నారు. అదే విధంగా స్పందన కార్యక్రమం ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీఓ బి.భార్గవి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు.

కంకిపాడులో ప్రజా చైతన్య యాత్ర

కంకిపాడు: షెడ్యూల్ కులాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ఎస్సీ, ఎస్టీ హక్కుల పోరాట సమితి పని చేస్తోందని సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఇంటూరి ఏలియా అన్నారు. స్థానిక సంఘ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలియా మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ దళిత కులాలకు రిజర్వేషన్ ఫలాలు ప్రతి ఇంటికీ చేరాలన్నారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కాంక్షిస్తూ సోమవారం ఉదయం 11 గంటలకు కంకిపాడు ప్రధాన సెంటర్ నుంచి ప్రజా చైతన్య యాత్ర చేపడుతున్నామన్నారు. పెనమలూరు మండలం వ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ వరకూ అన్ని గ్రామాల్లో చైతన్య యాత్ర సాగుతుందన్నారు. యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

క్లుప్తంగా

నియోజకవర్గ పోటీలకు జట్ల ఎంపిక



గన్నవరం: నియోజకవర్గ స్థాయిలో జరగనున్న ఆడుదాం ఆంధ్ర పోటీల్లో పాల్గొనే గన్నవరం మండల జట్లు ఎంపికయ్యాయి. మండల స్థాయిలో శనివారం జరిగిన క్రికెట్, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్‌లో విజేతలుగా నిలిచిన జట్లు మండలం నుంచి ప్రాతినిధ్యం వహించనున్నాయి. పురుషుల విభాగంలో క్రికెట్, ఖో-ఖోలో బుద్ధవరం-2 జట్లు, వాలీబాల్‌లో కేసరపల్లి-1, బ్యాడ్మింటన్‌లో చిన్నఆవుటపల్లి, కబడ్డీలో పురుషోత్తపట్నం జట్లు ఎంపికైనట్లు క్రీడా సమన్వయకర్త డి.నాగరాజు తెలిపారు. మహిళల విభాగంలో వాలీబాల్‌లో తెంపల్లి, బ్యాడ్మింటన్‌లో బుద్ధవరం-2, ఖో-ఖోలో కేసరపల్లి-1, కబడ్డీలో గన్నవరం-1, క్రికెట్‌లో సూరంపల్లి-1 జట్లు ఎంపికయ్యాయని చెప్పారు. ఈ నెల 23వ తేదీ నుంచి గన్నవరంలో నియోజకవర్గ స్థాయి పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు.

భర్త అదృశ్యంపై ఫిర్యాదు

పెనమలూరు: భర్త అదృశ్యంపై భార్య పోలీసులకు ఫిర్యాదు చేయటంతో ఆదివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం యనమలకుదురు భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన రౌనాక్‌జహ 2017వ సంవత్సరంలో ఉయ్యూరుకు చెందిన ఎండీ రియాజ్‌పాషాను వివాహం చేసుకుంది. వీరు యనమలకుదురులో కాపురం పెట్టారు. భర్త విజయవాడలో కారు షాపులో హెల్పర్‌గా పని చేస్తాడు. కాగా ఈ నెల 17న రౌనాక్‌జహ అదే గ్రామంలో ఉన్న పుట్టింటికి వెళ్లింది. భర్త ఇంటి వద్దే ఉంటూ భోజనానికి భార్య ఉన్న పుట్టింట్లో తింటున్నాడు. కాగా 17న భోజనం చేసిన భర్త పోరంకి వెళ్లి వస్తానని భార్యకు చెప్పాడు. అయితే రాత్రి వరకు రియాజ్‌పాషా రాకపోవటంతో భార్య రౌనాక్‌జహ ఫోన్ చేయగా ఫోన్ పని చేయలేదు. 18వ తేదీ కూడా భర్త ఫోన్ పని చేయక పోవటంతో ఇంటికి వెళ్లి చూడగా ఇంటికి తాళం వేసి ఉంది. తాళం పగులకొట్టి ఇంట్లో చూడగా బీరువాలో రూ.9 వేలు, బంగారు ఆభరణాలు కనబడలేదు. భర్త కోసం వెతికినా ఆచూకీ తెలియక పోవటంతో పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

విజయ్‌కుమార్ మృతికి సంతాపం



రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలం నిడమానూరు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు కొలగాని విజయ్‌కుమార్ ఆదివారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. విజయ్‌కుమార్ వార్డు సభ్యుడిగా 2006 నుంచి 2011 వరకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం 2013 నుంచి 2018 వరకు వార్డు సభ్యులుగా విధులు నిర్వహించి గ్రామాభివృద్ధికి తన తోడ్పాటు నందించారు. విజయ్‌కుమార్ మరణ వార్త తెలుసుకున్న గ్రామ సర్పంచ్ శీలం రంగారావు, పెద్దలు పరిమి విష్ణు, పలు గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు నివాళులర్పించారు. విజయ్‌కుమార్ మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన సేవలను నాయకులు కొనియాడారు.

పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడిపై దాడి

గన్నవరం: మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక పాతగన్నవరానికి చెందిన మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కాసరనేని రంగబాబు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. ఈ నేపథ్యంలో భూములు కొనుగోలు నిమిత్తం కొందరు ఫోన్‌లో రంగబాబును సంప్రదించారు. భూములు చూపించాలని కోరడంతో వారు చెప్పిన ఎయిర్‌పోర్ట్ పక్కనే ఉన్న ఓ హోటల్ వద్ద పార్కింగ్ ప్రాంతానికి అతను వెళ్లాడు. అనంతరం రంగబాబును కారులో ఎక్కించుకున్న సదరు వ్యక్తులు అతనిపై ఒక్కసారిగా దాడి చేశారు. అనంతరం అతనిని వదిలి వేసి కారులో వెళ్లిపోయారు. గాయపడిన రంగబాబును స్థానికులు చిన్నఆవుటపల్లిలోని పిన్నమనేని సిద్ధార్థ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వివాదాల నేపథ్యంలో ఈ దాడి జరిగి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

వేలేరు సచివాలయ సముదాయం ప్రారంభానికి సిద్ధం



వేలేరు గ్రామ సచివాలయం సముదాయ ప్రాంగణం

- రూ.1.41 కోట్లతో ప్రభుత్వ భవనాల నిర్మాణం
- ఒకే ప్రాంగణంలో సచివాలయం, ఆర్బీకే, హెల్త్ సెంటర్, లైబ్రరీ
- కార్యాలయాల ముంగిట ఆహ్లాదకర వాతావరణం

హనుమాన్‌జంక్షన్‌రూరల్: ప్రభుత్వ పాలన, పౌర సేవలు ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన గ్రామ సచివాలయం వ్యవస్థ గ్రామగ్రామాన శోభిల్లుతుంది. ప్రజల కళ్లముంగిటే ప్రభుత్వ కార్యాలయాలకు సకల హంగులతో కొత్త భవనాలు అందుబాటులోకి వచ్చేశాయి. బాపులపాడు మండలం వేలేరులో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పలు అభివృద్ధి పనులు చేపట్టారు. దీనిలో భాగంగా రూ.1.41 కోట్లతో చేపట్టిన ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు పూర్తి కావటంతో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి.

ఒకే ప్రాంగణంలో ప్రభుత్వ భవనాలు

వేలేరు - సీతారామపురం ప్రధాన రహదారి వెంబడి ఒకే ప్రాంగణంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, డిజిటల్ లైబ్రరీ భవనాలు నిర్మించటం ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఇప్పటికే ఈ నాలుగు భవనాల నిర్మాణాల పూర్తి కావటంతో ప్రారంభోత్సవానికి సిద్ధమయ్యాయి. రూ.45 లక్షలతో రెండు అంతస్తులతో గ్రామ సచివాలయం భవనం, రూ.28 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ.25 లక్షలతో డిజిటల్ లైబ్రరీ, రూ.23 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్‌లను నిర్మించారు. అంతేకాక ఈ భవన సముదాయం చుట్టూ మరో రూ.20 లక్షలతో ప్రహరీ నిర్మాణం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వద్ద వచ్చే ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు పచ్చదనంతో కనువిందు చేసే ఉద్యానవనాన్ని ఏర్పాటు చేశారు. వివిధ అవసరాల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సదుపాయాలను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు.

సీఎం జగన్ పాలన స్వర్ణయుగం



వేలేరులో గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి పనులు వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో శరవేగంగా జరిగాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన వేలేరు గ్రామానికి స్వర్ణయగం లాంటిది. రూ.కోట్ల వ్యయంతో నిర్మించిన సచివాలయం, ఆర్బీకే, హెల్త్ సెంటర్, లైబ్రరీ భవనాలు, మన బడి నాడు-నేడు పనులు నిదర్శనంగా నిల్చాయి. ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న వేలేరు నుంచి వయా సీతారామపురం రహదారిని విస్తరించి అభివృద్ధి చేశారు. అంతేకాక వ్యవసాయ గోడౌన్, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు జరుగుతున్నాయి.

– ఆవిర్నేని శేషగిరిరావు, వేలేరు

గ్రామాల్లో కొనసాగుతున్న కులగణన



పెనమలూరు: మండల పరిధిలోని కులగణన విస్తృతంగా కొనసాగుతోంది. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే పెనమలూరు మండలంలోని అన్ని గ్రామాల్లో సచివాలయాల సిబ్బంది, వలంటీర్ల పర్యవేక్షణలో సర్వే జరుగుతోంది. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. ఈ సర్వే ఈ నెల 28వ తేదీ వరకు జరుగనుంది. దేశ చరిత్రలోనే తొలి సారిగా సీఎం వైఎస్.జగ్‌మోహన్‌రెడ్డి సూచనలతో రాష్ట్రంలో సర్వే జరుగుతుంది. ఈ సర్వేలో కులం వివరాలు, ఆర్థిక స్థితిగతులు నమోదు చేస్తారు. దీని కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించింది. ఈ యాప్‌లో సర్వే వివరాలు నమోదు చేస్తున్నారు. గంగూరులో ఆదివారం వెల్ఫేర్ సెక్రటరీ ప్రేమ్ సుధాకర్, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి కులగణన సర్వే చేసి, వివరాలు నమోదు చేశారు.

300 మందికి వైద్య సేవలు

భవానీపురం(విజయవాడపశ్చిమ): లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ మెడిక, ఆల్‌మైటీ నర్సింగ్ హోమ్ సంయుక్త ఆధ్వర్యంలో భవానీపురం బ్యాంక్ సెంటర్‌లోని ఆల్‌మైటీ నర్సింగ్ హోమ్‌లో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్, గొల్లపూడి వాసవి ఫార్మా కాంప్లెక్స్ కార్యదర్శి డి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేటి నుంచి అంగన్‌వాడీ కార్యకర్తల తొలగింపునకు చర్యలు

కలెక్టర్ పి.రాజాబాబు

చిలకలపూడి(మచిలీపట్నం): విధులకు హాజరుకాని అంగన్‌వాడీ కార్యకర్తల తొలగింపు ఉత్తర్వులను సోమవారం నుంచి జారీ చేస్తామని కలెక్టర్ పి.రాజాబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తల నిరసనల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వారితో అనేకసార్లు చర్చలు జరిపిందని, వారి డిమాండ్లలో చాలా వరకు ఆమోదించారని కలెక్టర్ పేర్కొన్నారు. తాను కూడా సంఘాలతో మాట్లాడి సమ్మె విరమించాలని కోరామని, శాఖాపరంగా అధికారులు కూడా పలుమార్లు వారితో మాట్లాడారని తెలిపారు. నిబంధనల ప్రకారం నోటీసులు కూడా జారీ చేశారని వివరించారు. ఆ మేరకు కొంత మంది విధుల్లో జాయిన్ అయ్యారని అటువంటి వారిని మినహాయించి ఇంకా విధుల్లో చేరని వారికి ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు.

ఘనంగా ఉప్పలూరి భారతి మాత జయంతి



మహాభారత యక్ష-ధర్మజ ప్రశ్నోత్తర పద్య శతకం పుస్తకం ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, బాలా త్రిపురసుందరి ఉపాసకురాలు ఉప్పులూరి భారతీమాత జయంతి వేడుకలు ఆదివారం డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యాన సత్యనారాయణపురం మారుతీ గ్యాస్ కంపెనీ ఆవరణంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీఎస్ఎన్ఎల్ విశ్రాంత డీఈ ఉప్పులూరి లక్ష్మీనారాయణ పాల్గొని భారతీమాత సేవలను కొనియాడారు. అనంతరం లక్ష్మీనారాయణ రచించిన మహాభారత యక్ష-ధర్మజ ప్రశ్నోత్తర పద్మశతకం పుస్తకాన్ని ఆవిష్కరించి భారతీమాతకు అంకితం ఇచ్చారు. తొలుత సీహెచ్ మారుతీప్రసన్న జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కె.రామ్మోహనరావు, నిట్ట సత్యనారాయణ, ట్రేడ్ యూనియన్ నేత టీవీ రమణమూర్తి, వేమూరి సంతోష్, డాక్టర్ బ్రహ్మదేశం సొసైటీ అధ్యక్షుడు వసంతకుమార్, గుర్రం ఏడుకొండలు, కొండాయగుంట రాము, వి.విశ్వేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

మధురానగర్(విజయవాడసెంట్రల్): దుర్గాపురం విజయ్ నర్సింగ్ స్కూల్‌లో ఆదివారం వయోవృద్ధ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన వయోవృద్ధులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చల్లా హరికుమార్ మాట్లాడుతూ ట్రస్టీలు, దాతల సహకారంతో వయోవృద్ధులకు ప్రతి నెలా నిత్యావసర సరుకులు అందజేస్తున్నామని తెలిపారు. వయోవృద్ధులకు అవసరమైన సేవలు అందించడానికి ట్రస్ట్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ట్రస్టీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ



విద్యార్థులకు నగదు అందజేస్తున్న అశోక్‌బాబు, జంధ్యాల శంకర్ తదితరులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): పేద విద్యార్థులకు సాయం చేసేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని మాజీ మేయర్ జంధ్యాల శంకర్ పిలుపునిచ్చారు. బృందావన కాలనీలోని ఏ కన్వెన్షన్ సెంటర్ వద్ద కస్తూరి పూర్ణచంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులకు ఆదివారం ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జంధ్యాల శంకర్ చేతుల మీదుగా విద్యార్థులకు ఉపకార వేతనాలు, స్కూల్ యూనిఫామ్, షూస్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కస్తూరి పూర్ణచంద్ర ఫౌండేషన్ 2012వ సంవత్సరం నుంచి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం కస్తూరి పూర్ణచంద్ర ఫౌండేషన్ ఫౌండర్ ట్రస్టీ వల్లూరు అశోక్‌బాబు మాట్లాడుతూ ఫకీర్‌గూడెంలో ఇటీవల మృతి చెందిన నిరుపేద కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందించామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు వల్లూరు రవీంద్రనాథ్, చిలకపాటి ఉషారాణి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి

మధురానగర్(విజయవాడసెంట్రల్): ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఆదిత్య చంద్రభట్ల సూచించారు. స్థానిక దుర్గాపురంలో ఆదివారం వయోవృద్ధ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన ఆరోగ్యంపై అవగాహన, ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం వచ్చిన తర్వాత చికిత్స తీసుకునే కంటే ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూసుకోవడం మంచిదన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, సీజనల్ పండ్లు తీసుకోవాలని సూచించారు. ఆయుర్వేద వైద్య నిపుణుడు డాక్టర్ ఏవీఎస్‌కే ప్రసాద్, హోమియో వైద్య నిపుణుడు డాక్టర్ కోనా వీరబ్రహ్మం మాట్లాడుతూ ఆయుర్వేదం, హోమియో చికిత్స ద్వారా అన్ని రకాల వ్యాధులను నయం చేయవచ్చని తెలిపారు. ఉచిత వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సుమారు 400 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు.

పరస్పర సహకారంతో పనిచేయండి



మాట్లాడుతున్న డాక్టర్ రమేష్‌బాబు

పటమట(విజయవాడతూర్పు): ప్రస్తుత విద్యావ్యవస్థ వెబ్ ఆధారిత అవకాశాల వైపు చూస్తోందని ఈ నేపథ్యంలో అధ్యాపకులు గ్రంథపాలకులు పరస్పర సహకారంతో విద్యార్థుల ప్రగతికి చోదక శక్తిగా మారాలని మద్రాస్ విశ్వవిద్యాలయ గ్రంథాలయ శాస్త్ర విశ్రాంత ఆచార్యులు డాక్టర్ బి.రమేష్ బాబు సూచించారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సర్వోత్తమ భవనంలో జరిగిన 'విద్యా అధ్యయన వ్యవస్థలో గ్రంథపాలకుల పాత్ర' అనే అంశంపై వర్క్‌షాప్ ఆదివారం జరిగింది. అధ్యయన విద్యావ్యవస్థలో అధ్యాపక గ్రంథ పాలకుల సహకారం, ఏమిటి? ఎందుకు? ఎలా? అనే అంశంపై ముఖ్య అతిథిగా విచ్చేసిన రమేష్ బాబు ప్రసంగించారు. ఆధునిక సమాచార సాంకేతిక విజ్ఞానం గ్రంథ పాలకులకు కొత్త సవాళ్లు విసురుతోందని, సంప్రదాయ గ్రంథాలయాలు డిజిటల్, గ్రీన్ గ్రంథాలయాలుగా మార్పు కోరుతున్నాయని అభిప్రాయపడ్డారు. ముద్రిక సమాచార సమాజం నుంచి వెబ్ ఆధారిత జ్ఞాన సమాజం వైపు గ్రంథాలయాల ప్రయాణం అనివార్యమవుతోందన్నారు. లోతైన విశ్లేషణతో సమాచార వనరులను మూల్యాంకనం చేయాలన్నారు. ద్రవిడియన్ విశ్వవిద్యాలయం గ్రంథాలయ శాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఎం.దొరస్వామి మాట్లాడుతూ వివిధ మాధ్యమాల్లో, ప్రత్యేక ఫార్మెట్‌లలో విద్య నేర్చుకోవడం-బోధించడం ద్వారా సమాజంలోని పౌరులందరికీ సార్వత్రిక విద్యా వనరుల ద్వారా విజ్ఞానవంతులను చేయవచ్చని చెప్పారు. సంప్రదాయ విద్య, సార్వత్రిక విద్యలలోని అభ్యాసం బోధనలలో అనుకూల ప్రతికూలాలను వివరించారు. సమాచారాన్ని నిల్వ చేయడం, పునర్వినియోగం, సమీక్ష, నవీకరణ సమగ్ర విద్యా వ్యాప్తికి గీటురాళ్లని, వీటిపై గ్రంథ పాలకులు సరైన దృష్టి సారించాలన్నారు. ఏపీ గ్రంథాలయ సంఘ కార్యదర్శి డాక్టర్ రావి శారద, ఉపాధ్యక్షుడు వి.కేశవరావు, ఇక్ఫాయ్ బిజినెస్ స్కూల్ ఈ-లెర్నింగ్ విభాగాధిపతి, అసోసియేట్ డీన్ డాక్టర్ కోనేరు ఇందిర పాల్గొన్నారు.

గానాల రామ్మూర్తి సేవలు అమూల్యం

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): విశ్వబ్రాహ్మణులను బీసీల్లో చేర్చేందుకు, వారి అభ్యున్నతికి రావు సాహెబ్ పండిత గానాల రామ్మూర్తి చేసిన సేవలు ఎంతో అమూల్యమైనవని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ అన్నారు. విశ్వబ్రాహ్మణ యువజన సంఘం నగర అధ్యక్షుడు చిట్టూరి హరీష్ ఆధ్వర్యంలో శాసనమండలి మాజీ సభ్యుడు గానాల రామ్మూర్తి జయంతి కార్యక్రమం సింగ్‌నగర్ పైపులరోడ్డు సెంటర్ వద్ద ఆదివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన నిర్వాహకులతో కలిసి రామ్మూర్తి చిత్రపటానికి పులమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సేవా సంఘం మహిళా కార్యదర్శి ముందురి సత్యవతి, సంఘం నాయకులు కొండూరు మోహనరావు, శ్యామ్, రమేష్, మణికంఠ, సమత పాల్గొన్నారు.

టిఫిన్ బండి అందజేత

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): అవసరమైన వారికి సాయం చేయడంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడు ముందుంటారని వైఎస్సార్ సీపీ 8వ డివిజన్ ఇన్‌చార్జి, వైఎస్సార్ చారిటీస్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్ అన్నారు. ఏడో డివిజన్‌కు చెందిన వి.శ్యామూల్ దంపతులకు జీవనోపాధి నిమిత్తం రూ.25 వేల విలువ చేసే టిఫిన్ బండిని యలమంచిలి జయప్రకాష్ ఆదివారం సాయంత్రం ఉచితంగా అందజేశారు.